1. ఇక్ష్వాకు శ్రీ శాంతమూలునికి సంబంధించి ఈ క్రింది ప్రతిపాదనలను పరిగణించుము :
A. ఇతడు వైదిక మతమును పోషించెను.
B. జగ్గయ్యపేటలో ఇతడు అశ్వమేధ యజ్ఞము నిర్వహించెను.
C. బౌద్ధ సంఘమునకు మరియు జైన బసదిలకు హిరణ్యములను దానమొసగెను.
D. ఇతడు మహాసేన విరూపాక్షకుని యొక్క భక్తుడు.
పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి కావు ?
(1) B మరియు C (2) C మరియు D (3) A మరియు B (4) B మరియు D

2. ఈ క్రింది వాటిలో ఏది తెలంగాణ ప్రాంతాన్ని పరిపాలించిన విష్ణుకుండినుల కాలంనాటి మహాసాంఘిక కేంద్ర
(1) కీసర (2) ఇంద్రపాలనగరం (3) బావపురి (4) కాళ్లచెరువు

3. ఈ క్రింది వారిలో ఎవరు "ప్రతాపరుద్ర యశోభూషనం" గ్రంథ రచయిత ?
(1) మల్లినాధుడు (2) సాకల్య మల్ల (3) విద్యానాధుడు (4) ఈశ్వర సూరి

4. ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :
A. శ్రీశైలంలో మల్లికార్జున దేవుడిని చెంచురామయ్య అని పిలిచేవారు.
B. తిక్కన తన గ్రంథమయిన మహాభారతములో హరిహర ఆరాధనను బోధించెను.
C. 'అనంతరుంధతి వ్రతము' కాకతీయుల కాలంలో ముఖ్యమైన కార్యక్రము.
D. పండితారాధ్య మఠము తిరుపతిలో ఉండేది.
పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?
(1) A మరియు C మాత్రమే (2) C మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే (4) B మరియు C మాత్రమే

5. కింది రచయితలను వారి రచనలతో సరిపోల్చండి :

| రచయిత | | రచన | |
|---|---|---|---|
| A. | సింగమ నాయకుడు | I. | చందోదర్పణం |
| B. | పెద్దన | II. | విక్రమార్క చరిత్ర |
| C. | అనంత | III. | రత్నపాంచాలిక |
| D. | జక్కన | IV. | కావ్యలంకార చూడమణి |

సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) A-III; B-IV; C-II; D-I (2) A-I; B-II; C-III; D-IV
(3) A-IV; B-III; C-II; D-I (4) A-III; B-IV; C-I; D-II

6. హైదరాబాద్ లో ఈ క్రింది సంస్థల ప్రారంభము ప్రాతిపదికగా వరుస క్రమంలో వ్రాయుము :
A. ఇంజనీరింగ్ స్కూల్ B. సేంట్ జార్జెస్ గ్రామర్ స్కూల్
C. మదరసా-ఇ-అలియా D. దారుల్-ఉలూమ్ ఓరియంటల్ హైస్కూ
సరైన క్రమాన్ని ఎంచుకోండి :
(1) D, B, C, A (2) A, B, C, D (3) B, D, A, C (4) B, C, D, A

7. క్రింది వాటిలో సరిఅయిన జతను గుర్తించుము :
(1) కోదాటి నారాయణ రావు – బాల సుందరి
(2) రాళ్లపల్లి అనంత కృష్ణ శాస్త్రి – పల్లె పాటలు
(3) సురవరం ప్రతాప రెడ్డి – గోల్కొండ పండితుల సంచిక
(4) పున్న అంజయ్య – నీలగిరి కవుల సంచిక

8. ఈ క్రింది వాటి స్థాపన కాలక్రమానుసారంగా వ్రాయుము :
A. మాతంగి సభ B. అరుంధతీయ మహాసభ
C. అంబేద్కర్ యూత్ లీగ్ D. మున్నూరుకాపు మహాసభ
సరైన క్రమాన్ని ఎంచుకోండి :
(1) A, B, D, C (2) B, C, D, A (3) C, B, A, D (4) C, D, B, A

9. 'మొహర్రం' నెలలో గోల్కొండను సందర్శించిన ఏ విదేశీ యాత్రీకుడు షియా మరియు సున్ని ముస్లిం వర్గాల మధ్య సంఘర్షణలను గురించి తెలిపినాడు.

(1) జీన్-బాప్టిస్ట్ ట్రావెర్నియర్
(2) డ్యూరెట్ బార్బోసా
(3) జీన్ డి థెవనాట్
(4) ఫ్రాంకోయిస్ బెర్నియార్

10. ఈ కింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. కుతుబ్ షాహీల వాస్తు శిల్పశైలి, పర్షియన్, హిందు మరియు మొఘలుల మిశ్రమ శైలి.
B. హిందూ ఇతిహాసాలలోని చిత్రాలు మరియు చిహ్నములు బాలా హిస్సార్ దర్వాజా పైన విశేషముగా ఉన్నవి.
C. అబుల్ హసన్, పాలనలో అనంతగిరి లోని దేవాలయము పునరుద్ధరించబడింది.
D. షియాల ఐదు చిహ్నము చార్ కమాన్స్ లపైన చెక్క బడింది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(1) B మరియు C మాత్రమే
(2) B మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే

11. క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. "నృత్తరత్నావళి" లో జయపసేనాని "కొల్లాట" అనే నృత్యరీతిని ప్రస్తావించాడు.
B. ఈ నృత్యాన్ని తెలంగాణలో దొమ్మరులు ప్రదర్శించేవారు.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

12. ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. బద్ధేగేశ్వర దేవాలయము వేములవాడలో నిర్మించబడింది.
B. ప్రాకృత భాషలో రచింపబడిన 'కళ్యానకారక' అను గ్రంథము వైద్యమునకు సంబంధించింది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

13. ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. పంప కవి యొక్క 'విక్రమార్జునవిజయము' ముదిగొండ చాళుక్యుల గురించి కొంత తెలుపుతున్నది.
B. క్రివ్వక శాసనము ముదిగొండ చాళుక్యులు మరియు రాష్ట్రకూటల మధ్య సంఘర్షనల గురించి తెలుపుతున్నది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

14. ఈ కింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. శాతవాహనుల తర్వాత కాలంలో మాత్రమే సమాజములో చాతుర్ వర్ణవ్యవస్థ రూపొందుకున్నది.
B. శాతవాహనుల కాలంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అనుసరించబడలేదు.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

15. బౌద్ధ ప్రార్థనా మందిరమును ఏమందురు ?

(1) విహార
(2) ఆరామ
(3) స్థూప
(4) చైత్య

16. స్వధార్ గృహ పథకమునకు సంబంధించి క్రింది వాఖ్యలలో ఏవి నిజమైనవి ?

A. గిరిజన మహిళలకు సంబంధించిన పథకము.
B. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను సమగూర్చును.
C. మహిళలకు గృహములను నిర్మించును.
D. మహిళలకు న్యాయ సహాయము మరియు మార్గ దర్శకత్వము కల్పించును.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B మరియు C మాత్రమే
(2) B మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు D మాత్రమే

17. క్రింది వాటిలో ఏ పథకం/పథకాలు, అంశం/అంశాలు ప్రత్యేకించి షెడ్యూలు తెగల సామాజిక-ఆర్థిక అభివృద్ధికోసం ఉద్దేశించబడినది/వి.

A. ప్రధాన మంత్రి ఆది ఆదర్శ్ గ్రామ యోజన
B. రాజ్యాంగ ప్రకరణ 275(1) ప్రకారం ఇచ్చే నిధులు
C. ప్రధాన మంత్రి జనజాతీయ వికాస్ మిషన్
D. అటల్ వయో అభ్యుదయ యోజన

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు C మాత్రమే (2) B, C మరియు D మాత్రమే (3) A మాత్రమే (4) D మాత్రమే

18. క్రింది ఏ రంగాలలో పౌర సమాజ సంస్థలు సుపరిపాలనకు దోహద మవుతాయి ?

A. ప్రజా వ్యవహారాలలో పాలు పంచుకొవడానికి జన సమీకరణ చేయడం
B. విభిన్న (cross-cutting) వ్యాపార వర్గాలను ప్రోత్సహించడం
C. పాలనలో పారదర్శకతను మెరుగు పరచడం
D. వ్యక్తిగత లాభాలకై పోటీ తత్వాన్ని ప్రోత్సహించడం.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు B మాత్రమే
(2) B, C మరియు D మాత్రమే
(3) B మరియు D మాత్రమే
(4) A మరియు C మాత్రమే

19. ప్రధాన మంత్రి కౌషల్ వికాస్ యోజన 2016 – 2020 కి సంబంధించి దిగువ వాటిలో ఏది/ఏవి నిజమైనవి ?

A. ఇది నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఉచితంగా అందించి ధృవీకరించే గ్రాంటు-ఆధారిత పథకం
B. దీనిలో కేంద్ర ప్రాయోజిత, కేంద్ర నిర్వహణ మరియు రాష్ట్ర ప్రాయోజిత రాష్ట్ర నిర్వాహణ అనే రెండు భాగాలు ఉండినాయి
C. ఇది పాఠశాల, కళాశాల చదువులను మధ్యంతరంగా నిలిపివేయబడిన వారికి మరియు నిరుద్యోగులకు ఇది నైపుణ్యత అభివృద్ధి శిక్షణలను అందించింది
D. ఇది నైపుణ్యతలపై ఒక రిజిస్ట్రీని రూపొందించే ప్రక్రియను ప్రారంభించింది

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు D మాత్రమే
(2) A, B, C మరియు D
(3) A, B మరియు C మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే

20. పాలనలో నైతికతను పాటించేందుకు రెండవ పరిపాలనా సంస్కరణల కమీషన్ తన నివేదికలలో కింది వాటిలో ఏ చర్యలను సూచించింది ?

A. నష్ట పరిహారం చెల్లించడం అవినీతికి పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత
B. జనజాగరణ కర్తల రక్షణ
C. శాసన సభ్యుల అధ్వర్యంలో విచక్షణ నిధులను కొనసాగించడం
D. అధికార రహస్యాల చట్ట పునరుద్ధరణ

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే
(2) A, B మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) C మరియు D మాత్రమే

21. భారత స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన ఈ కింది జిల్లా పరిపాలన నమూనాలలో ఏవి నిజం ?

A. మొదటి నమూన నియంత్రణ, అభివృద్ధి విధుల మధ్య వేర్పాటును ఉద్ఘాటిస్తుంది.
B. రెండవ నమూన జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో, నియంత్రణ మరియు అభివృద్ధి విధుల మధ్య సమ్మిళితాన్ని నిర్దేశిస్తుంది.
C. మూడో నమూన జిల్లా స్థాయిలో నియంత్రణ మరియు అభివృద్ధి విధుల ఏకీకరణ, క్రింది స్థాయిలో వికేంద్రీకరణన సర్కారియా కమీషన్ సిఫార్సు చేసింది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే
(2) B మరియు C మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు C

22. ఉన్నత సామర్థ్యం గల సౌర మాడ్యూల్స్ లలో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహం (PLI) పథకంనకు సంబంధించి కిం వాటిని పరిగణించండి :

A. ఈ పథకం విద్యుత్తు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం అమలు చేస్తున్నది.
B. సౌర విద్యుత్తు ఉత్పత్తిలో స్థానిక వనరుల వినియోగానికి అవసరమయ్యే ఆవరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం దీ ఉద్దేశం.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి ?

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

23. భారతదేశ క్యాబినెట్ సచివాలయము మూడు విభాగాలుగా వ్యవస్థీకరింపబడినది. క్రింది వానిలో ఏ విభాగము అందులో ఒక భాగము.

(1) సామాజిక విధాన విభాగము
(2) వ్యవసాయ విధాన విభాగము
(3) సైనిక విభాగము
(4) విత్త విధాన విభాగము

24. కింది నీటి పారుదల ఎత్తిపోతలు/ఆనకట్టని నదులతో జతపరచండి :

| జాబిత I నీటి పారుదల ఎత్తిపోతలు/ ఆనకట్ట పథకం | జాబిత II నది |
|---|---|
| A. మహాత్మాగాంధి కల్వకుర్తి ఎత్తి పోతల పథకం | I. గోదావరి |
| B. నిజాం సాగర్ ప్రాజెక్టు | II. కృష్ణా |
| C. జె. చొక్కారావ్ దేవాదుల ఎత్తి పోతల పథకం | III. పెన్ గంగా |
| D. చనక-కొరాట ఆనకట్ట | IV. మంజీరా |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-II; B-I; C-III; D-IV
(2) A-I; B-II; C-III; D-IV
(3) A-II; B-I; C-IV; D-III
(4) A-II; B-IV; C-I; D-III

25. తెలంగాణ ప్రభుత్వ 'గృహ జ్యోతి' పథకానికి సంబంధించి క్రింది వాటిని పరిగణించండి :

A. అన్ని రకాల గృహ యజమానులు/లబ్ధిదారులు గృహ అవసరాలకైన లెదా చిరువ్యాపార నిమిత్తమైన నెలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఎలక్ట్రిసిటి (విద్యుత్తు) వినియోగానికి అర్హులు.

B. ఈ పథకం క్రింద పొందవలసిన సబ్సిడి వివరాలు ప్రతినెల 20వ తేది లోపు డిస్కంలు పంపిస్తే, దాని ప్రకారం ప్రభుత్వం సబ్సిడి ధనాన్ని డిస్కంలకు విడుదల చేస్తుంది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనది/వి ?

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

26. తెలంగాణ ప్రభుత్వ స్పేస్ టెక్ ఫ్రేమ్ వర్క్ ఎప్రిల్ 2022 ప్రకారం, క్రింది వాటిలో ఏది స్పేస్ మార్కెట్ విలువ గొలుసు (Space Market Value Chain) లో భాగము ?

A. టెలిపోర్ట్లు మరియు మిషన్ కంట్రోల్ లాంటి సేవల ప్రారంభం
B. ఉపగ్రహ నిర్మాణం/లాంచర్ (ప్రయోగ నౌక) నిర్మాణం
C. ఉపగ్రహ కార్యకలాపాలు మరియు సామర్థ్య సేవలు
D. కక్ష్యలో స్పేస్ స్టేషన్ల ఏర్పాటు

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B, C మరియు D మాత్రమే
(2) B మరియు C మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) A, B, C మరియు D

27. మహాలక్ష్మి పథకం క్రింద గృహ అవసరాల నిమిత్తం ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లను సబ్సిడి ధరలకు సరఫరా చేయడం దానికి సంబంధించి క్రింది వాటిని పరిగణించండి :

A. ఈ పథకం తెల్ల రేషన్ కార్డు కలిగియున్న వారికే వర్తిస్తుంది.

B. ఈ పథకం అమలుకు అవసరమైన డబ్బును ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ (OMC) లకు వార్షిక ప్రాతిపదికన బదిలీ చేస్తుంది.

C. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ (OMC) లు లబ్ధిదారులకు చెల్లించవలసిన సబ్సిడీలను 'ప్రత్యక్ష ప్రయోజన బదలి పద్ధతిలో చెల్లిస్తారు.

D. గ్యాస్ సిలిండర్ల సంఖ్య ఎంత అనేది గృహయాజమాని లబ్ధిదారు గత ఐదు సంవత్సరకాలంలో సగటున వాడిన దాని పరిమితి పై ఆధార పడి ఉంటుంది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(1) A, B మరియు C మాత్రమే
(2) A మరియు D మాత్రమే
(3) A, B, C మరియు D
(4) A మరియు C మాత్రమే

28. కింది BIMSTEC సెక్రెటరీస్-జనరల్ లను కాలానుగత శ్రేణిలో అమర్చుము :

A. సుమిత్ నకందల

B. ఇంద్ర మణి పాండే

C. సెన్‌జిన్ లెక్‌ఫెల్

D. యం. శహీదుల్ ఇస్లాం

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) C, B, A, D (2) D, A, B, C (3) A, D, C, B (4) A, B, C, D

29. ఐక్యరాజ్య సమితికి సంబంధించి కింది వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

A. ఐక్యరాజ్య సమితిలో ఆరు ముఖ్య అంగాలు కలవు.

B. సర్వప్రతినిధి సభ మొత్తం సభ్యదేశాల ప్రతినిధులను కలిగి, ప్రతి ఒక్కరికి సమాన ఒటు విలువ కలిగి వుంటుంది.

C. ఐక్యరాజ్య సమితి అంగమైన అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ICC), దేశాల మధ్య వివాదాలను పరిష్కరిస్తుంది.

D. ఐక్యరాజ్య సమితి ఆర్థిక, సాంఘిక మండలి ముఖ్యమైన ప్రపంచ ఆర్థిక, సాంఘిక అంశాలపై చర్చలను సౌలభ్య పరచ విధాన సూచనలను చేస్తుంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) C మరియు D మాత్రమే

(2) A, B మరియు C మాత్రమే

(3) A మరియు B మాత్రమే

(4) A, B మరియు D మాత్రమే

30. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (BRI) కు సంబంధించి కింది వాఖ్యలను గ్రహించుము :

A. ఇది 2013 లో చైనా చే రూపొందించబడి ప్రారంభించబడిన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టు.

B. ఆసియా, ఆఫ్రికా మరియు యూరప్ ల మధ్య భూ, సముద్ర మార్గాలను ఏర్పరచడం ద్వారా చైనా తన సాఫ్ట్ పవర్ న బలీయం చేయడానికి ఉద్దేశించబడినది.

పైన ఇవ్వబడిన వాఖ్యాలలో ఏది/ఏవి ఒప్పు ?

(1) B మాత్రమే ఒప్పు

(2) A మరియు B రెండూ ఒప్పు కావు

(3) A మాత్రమే ఒప్పు

(4) A మరియు B రెండూ ఒప్పు

31. జెనోసైడ్ కన్వెన్షన్‌గా పిలువబడే జాతి విధ్వంస నేరం యొక్క నివారణ మరియు శిక్ష, 1948 పరిధి కలిగిన సంస్థ కింది వాటిలో ఏది ?

(1) శాశ్వత మధ్యవర్తిత్వ న్యాయస్థానం (PCA)

(2) ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ (UNGA)

(3) అంతర్జాతీయ న్యాయ స్థానం (ICJ)

(4) అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ICC)

32. 1955, బాండుంగ్ సమావేశం కింది వాటిలో దేనికి ప్రతీతి ?

(1) అలీన ఉద్యమం (NAM) నకు సన్నాహకం

(2) నూతన అంతర్జాతీయ ఆర్థిక క్రమం (NIEO) ఏర్పాటుకై ప్రకటన

(3) భారత-చైనాల మధ్య పంచశీల ఒప్పందం

(4) ఆసియాన్ (ASEAN) స్థాపన

33. బ్రెట్టన్ ఉడ్స్ కాన్ఫరెన్సుకు సంబంధించి కింది అంశాలను గ్రహించుము :

A. ఈ కాన్ఫరెన్స్ 1944 లో అమెరికాలోని, న్యూ హ్యాంప్ షైర్ లో, యుద్ధానంతర అంతర్జాతీయ ఆర్థిక క్రమం (economi order) ను చర్చించడానికి జరిగింది.

B. ఈ కాన్ఫరెన్సు అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) మరియు ప్రపంచ బ్యాంక్ ఏర్పాటుకు దారి తీసింది.

పైన ఇవ్వబడిన వాఖ్యాలలో ఏది/ఏవి ఒప్పు ?

(1) B మాత్రమే

(2) A మరియు B రెండూ కావు

(3) A మాత్రమే

(4) A మరియు B రెండూ

34. 2023 వ సంవత్సరానికి నోబెల్ బహుమతికి సంబంధించి ఈ క్రింది వాటిని జతపర్చుము :

| వ్యక్తి పేరు | | సబ్జెక్ట్/రంగం | |
|---|---|---|---|
| A. | జాన్ ఫోసీ | I. | ఫిజిక్స్ |
| B. | నర్గీస్ మహమ్మది | II. | కెమిస్ట్రీ |
| C. | అలెక్సి యెకిమోవ్ | III. | శాంతి |
| D. | ఫెరెన్స్ క్రౌజ్ | IV. | సాహిత్యం |
| | | V. | శరీరధర్మ శాస్త్రం లేదా ఔషధం |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-III; B-IV; C-I; D-II

(2) A-V; B-III; C-I; D-II

(3) A-III; B-IV; C-II; D-V

(4) A-IV; B-III; C-II; D-I

35. G-20 గురించి క్రింద ఇచ్చిన వాక్యాలలో ఏది/ఏవి ఒప్పు ?
A. 1 డిసెంబర్ 2022 నుండి 30 నవంబర్ 2023 వరకు G-20 కి భారతదేశం అధ్యక్షత వహించింది.
B. 2023 నాటికి న్యూజిలాండ్ G-20 లో సభ్య దేశం.
C. G-20 అంతర్జాతీయ మానవీయ సహకారానికి సంబంధించి ఒక ప్రసిద్ధ ఫోరమ్.
D. G-20 1998 లో స్థాపించబడింది.
సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) B, C మరియు D మాత్రమే
(2) A మాత్రమే
(3) A, B మరియు D మాత్రమే
(4) A మరియు B మాత్రమే

36. క్రింద ఇచ్చిన క్రీడాకారులను వారికి సంబంధించిన క్రీడా రంగాలతో జత పరుచుము :

| వ్యక్తి పేరు | క్రీడ పేరు |
|---|---|
| A. ప్రవీణ్ జాదవ్ | I. సైక్లింగ్ |
| B. సింఘ్ రాజ్ అధానా | II. జిమ్నాస్టిక్స్ |
| C. ఆర్యన్ దవాండే | III. ఆర్చెరి |
| D. జె. శ్రీమతి | IV. ఫుట్‌బాల్ |
| | V. షూటింగ్ |

సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) A-V; B-I; C-IV; D-II
(2) A-III; B-V; C-II; D-I
(3) A-IV; B-II; C-III; D-V
(4) A-III; B-V; C-I; D-IV

37. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ప్రచురించిన ది ఇండియా-స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్ట్ – 2021 ప్రకారం 2021 లో నమోదైన అటవీ ప్రాంతం (RFA) క్రింద ఉన్న భౌగోళిక ప్రాంతం విస్తీర్ణం శాతాన్ని బట్టి క్రింద ఇచ్చిన రాష్ట్రాలను అవరోహణా క్రమంలో అమర్చుము :
A. నాగాలాండ్ B. సిక్కిం C. మిజోరం D. అరుణాచల్ ప్రదేశ్
సరైన క్రమాన్ని ఎంచుకొనుము :
(1) B, A, D, C
(2) D, B, A, C
(3) A, B, D, C
(4) B, D, A, C

38. అగ్ని-5 గురించి ఇచ్చిన క్రింది వాక్యాలలో ఏవి ఒప్పు ?
A. ఇది మూడు-దశల ఘన-ఇంధన ఇంజిన్ ను ఉపయోగిస్తుంది.
B. దీనికి 2000 కిలోమీటర్ల మటర్ల పరిధిలో ఉన్న లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం మాత్రమే వుంది.
C. దీనిని దేశీయంగా DRDO అభివృద్ధి చేసింది.
D. ఇది మల్టిపుల్ – డిపెండబల్ టార్గెటబుల్ రి-ఎంట్రీ వెహికల్ టెక్నాలజీని (MDRV) ఉపయోగిస్తుంది.
సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) A, B మరియు C మాత్రమే
(2) A మరియు C మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే

39. గగన్ యాన్ గురించి క్రింది ఇచ్చిన వాక్యలలో ఏవి ఒప్పు ?
A. LVM-3 రాకెట్ గగన్ యాన్ మిషన్ లోని వాహక నౌక.
B. ఇది ఘన దశ, ద్రవ దశ మరియు క్రయోజెనిక్ దశలను కలిగి వుంటుంది.
C. దీనిలో క్రూ మాడ్యూల్ (Crew Module) మరియు సర్వీసు మాడ్యూల్ (Service Module) కలిగిన ఆర్బిటాల్ మాడ్యూల్ (Orbital Module) ఉంటుంది.
D. ఇది భూమి యొక్క 500 కిలోమీటర్ల కక్ష్యలో ముగ్గురు సిబ్బందిని ప్రవేశపెట్టడం ద్వారా మానవ అంతరిక్ష విమాన సామర్థ్యాలను ప్రదర్శిస్తుంది.
సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) B మరియు C మాత్రమే
(2) B మరియు D మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) A మరియు B మాత్రమే

40. కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ COP-26 ఏ దేశంలో జరిగింది ?
(1) గ్లాస్గో, యుకె (2) ఆస్ట్రేలియా (3) ఈజిప్ట్ (4) సౌదీ అరేబియా

41. అక్టోబర్ 2023 లో భారత ఎన్నికల సంఘం ఓటరు అవగాహనా మరియు విద్య గురించి ఎవరిని జాతీయ స్థాయి పేరుగల (National Icon) వ్యక్తిగా నియమించింది ?
(1) రాజ్ కుమార్ రావ్ (2) విరాట్ కోహ్లి (3) పంకజ్ త్రిపాఠి (4) సోనూ సూద్

42. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఈ క్రింది వారిలో ఎవరిని సాహిత్యం మరియు విద్యకు సంబంధించి 2024 వ సంవత్సరానికి గాను, పద్మశ్రీ అవార్డు వరించింది ?
(1) ఓంప్రకాష్ శర్మ (2) కేతావత్ సోమ్ లాల్ (3) హరీష్ నాయక్ (4) ఉమా మహేశ్వరి డి.

43. 8వ అంతర్జాతీయ మారీటైమ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ 2023 ఏ దేశంలో జరిగింది ?
(1) నార్వే (2) సింగపూర్ (3) ఫిలిప్పైన్స్ (4) ఆస్ట్రేలియా

44. 10 ఫిబ్రవరి, 2024 రాష్ట్ర శాసనసభకు సమర్పించిన తెలంగాణ రాష్ట్ర వోట్-ఆన్ అకౌంట్ బడ్జెట్ 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి గాను క్రింది రంగాలు/అంశాలకు ప్రతిపాదించిన కేటాయింపుల (₹ కోట్లలో) ఆధారంగా క్రింది రంగాలు/అంశాలను ఆరోహణా క్రమంలో అమర్చుము :
A. షెడ్యూల్ కులాల సంక్షేమం
B. మూలధన వ్యయం
C. విద్య
D. వైద్య మరియు ఆరోగ్యం
సరైన క్రమాన్ని ఎంచుకొనుము :
(1) D, C, A, B (2) B, A, C, D (3) A, B, D, C (4) D, A, C, B

45. ఈ క్రింది ఏ రెండు దేశాలు జనవరి – ఫిబ్రవరి 2024 లో "సదా తన్సీఖ్" అనే సంయుక్త సైనిక విన్యాసం నిర్వహించాయి ?
(1) ఇండియా – ఆఫ్ఘనిస్థాన్
(2) పాకిస్థాన్ – టాంజానియా
(3) ఇరాన్ – కజకిస్థాన్
(4) ఇండియా – సౌదీ అరేబియా

46. మార్చి 2024 లో క్రింది వారిలో ఎవరు ఎలక్షన్ కమీషనర్స్ ఆఫ్ ఇండియా గా నియమించబడ్డారు ?
A. రాజీవ్ కుమార్
B. జ్ఞానేష్ కుమార్
C. సుఖ్బీర్ సింగ్ సంధు
D. అరుణ్ కుమార్ గోయెల్
సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) A, C మరియు D మాత్రమే
(2) B మరియు C మాత్రమే
(3) B, C మరియు D మాత్రమే
(4) A మరియు C మాత్రమే

47. ఆదిత్య-L1 కు సంబంధించి క్రింద ఇచ్చిన వాఖ్యాలలో ఏవి ఒప్పు ?
A. ఆదిత్య-L1 యొక్క కక్ష్య భూమి నుండి దాదాపుగా 15 మిలియన్ కిలోమీటర్లు దూరంలో వుంది.
B. ఈ మిషన్ కరోనల్ మాస్ ఎజెక్షన్స్ (Coronal Mass Ejections) ను అర్థం చేసుకోవడానికి ఉపయోగ పడుతుంది.
సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కాదు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

48. పద్యభాగంలో సాహిత్య అకాడమీ 2023 అవార్డు గ్రహీతలను వారికి అవార్డు వచ్చిన భాషలతో జత పర్చుము :

| అవార్డు గ్రహీత | భాష |
|---|---|
| A. విజయ్ వర్మ | I. సంస్కృతం |
| B. అరుణ్ రంజన్ మిశ్రా | II. కశ్మీరి |
| C. మన్సూర్ బానిహాళి | III. గుజరాతి |
| D. వినోద్ జోషి | IV. డోగ్రి |

సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) A-II; B-III; C-I; D-IV
(2) A-I; B-IV; C-III; D-II
(3) A-IV; B-II; C-III; D-I
(4) A-IV; B-I; C-II; D-III

49. చంద్రుని యొక్క ఉపరితల భూగర్భశాస్త్రాన్ని అధ్యయనం చేయడానికి, సంయోజన (composition) మరియు ఎక్సోవరణము (exospheric) కొలతలను గణించడానికి ఎనిమిది ప్రయోగ పరికరాలు కలిగిన మూటలను చంద్రయాన్-2 తన వెంట తీసుకొని వెళ్ళింది. అందులో ముఖ్యమైన ఒక ప్రయోగము క్లాస్ (CLASS). కింద ఇవ్వబడిన వాటిలో ఏయే వివరణలు (statements) సరైనవి కావు ?
A. క్లాస్ (CLASS) అనునది చంద్రయాన్-2 లో గల ఒక సున్నితమైన అధికతల X-కిరణ వర్ణపట మాపిని.
B. చంద్రుని X-కిరణ ప్రతిదీప్త (XRF) వర్ణపటాన్ని, క్లాస్ (CLASS) కొలుస్తుంది.
C. Mg, Al, Si, Ca, Ti మొదలు గా గల ప్రధాన మూలకాలను XRF అనే సాంకేతిక పరిజ్ఞాన ద్వారా గుర్తించవచ్చు.
D. క్లాస్ (CLASS) అనునది ఒక ప్రతి దీప్త వర్ణపట మాపనము.
సమాధానం ఎంచుకొనుము :
(1) B మరియు C మాత్రమే
(2) A మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) C మరియు D మాత్రమే

56. జల్ జీవన్ మిషన్ భారత ప్రభుత్వ కార్యక్రమం. జల్ జీవన్ మిషన్ పరంగా, క్రింది వ్యాఖ్యలలో ఏవి సరియైనవి ?

A. 2019 లో 'హర్ ఘర్ జల్' ప్రథమ యత్నం ప్రారంభించబడింది.

B. అగస్ట్ 2022 లో మొదటి సారిగా ధృవీకరించబడ్డ హర్ ఘర్ జల్ రాష్ట్రం గోవా.

C. 2025 వరకు ప్రతి గ్రామీణ గృహాలన్నింటికి సురక్షిత త్రాగు నీరు పంపిణీ కొళాయిల ద్వారా పంపిణీచేయుటకు హర ఘర్ జల్ ఉపక్రమించబడింది.

D. 30.01.2024 నాటికి 73·7% కంటే అధికంగా గృహ యాజమానులకు కుళాయి ద్వారా నీరు అందుతుందని నివేదించారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు C మాత్రమే
(2) A, C మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు D మాత్రమే

57. భారతదేశ జాతీయ సైన్స్ దినోత్సవానికి సంబంధించిన వివరణలను గమనించండి :

A. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 వ తేదీన జరుపుకోబడుతుంది.

B. ఇది రామన్ ఫలిత ఆవిష్కరణ ప్రకటన స్మారక దినం.

C. 2024 సంవత్సరం నాటి అధికారిక థీమ్ "ప్రపంచ శ్రేయస్సు కోసం ప్రపంచ శాస్త్రం".

D. 2024 సంవత్సరం నాటి అధికారిక థీమ్ "వికసిత్ భారత్ కోసం దేశీయ సాంకేతికతలు".

పై వ్యాఖ్యలలో సరియైనవి ఏవి ?

(1) A, B మరియు D మాత్రమే
(2) A, C మరియు D మాత్రమే
(3) B, C మరియు D మాత్రమే
(4) A మరియు C మాత్రమే

58. కింది చట్టాలను/నియమాలను వాటిని ఆమోదించిన సంవత్సరంతో జత పర్చుము :

| | *భారత దేశంలోని చట్టం/నియమం* | | *ఆమోదించిన సంవత్సరం* |
|---|---|---|---|
| A. | అడవి (పరిరక్షణ) చట్టం | I. | 2010 |
| B. | జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టం | II. | 2016 |
| C. | వన్య ప్రాణుల (భద్రత) చట్టం | III. | 2002 |
| D. | ప్రమాదకరమైన వ్యర్థాలు (నిర్వహణ, నిర్వహించడం మరియు సరిహద్దులు దాటి నిర్వహించడం) మొదటి సవరణ చట్టాలు | IV. | 1972 |
| E. | జీవ వైవిధ్య చట్టం | V. | 1980 |
| | | VI. | 2020 |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-I; B-IV; C-V; D-III, E-II
(2) A-V; B-I; C-IV; D-II, E-III
(3) A-V; B-I; C-IV; D-III, E-VI
(4) A-VI; B-V; C-IV; D-II, E-III

59. క్రింది వ్యాధులను వాటి వ్యాపించు రకముతో సరిపోల్చండి :

| | *వ్యాధి* | | *వ్యాపించు రకం* |
|---|---|---|---|
| A. | కలరా | I. | గాలి-ద్వారా |
| B. | ఫైలేరియా | II. | ఆహారం-ద్వారా |
| C. | క్షయవ్యాధి | III. | చిత్తడినేలల-దుర్వాసన ద్వారా |
| | | IV. | నీటి-ద్వారా |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-IV; B-III; C-I
(2) A-II; B-IV; C-III
(3) A-IV; B-I; C-III
(4) A-II; B-IV; C-I

60. ఈ క్రింది వ్యాఖ్యాలలో సరైన సమాధానం గుర్తించండి :

A. మొదటి పోఖ్రాన్ ప్రయోగాన్ని ఒక ప్రశాంత న్యూక్లియర్ పేలుడుగా భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వర్ణించింది.

B. ఈ న్యూక్లియర్ పరీక్ష యొక్క సాంకేతిక నామము 'స్మైలింగ్ బుద్ధా'.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కాదు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

61. క్రింది విటమిన్ లోపాలను వాటితో అనుబంధించబడిన ఆరోగ్య సమస్యలతో జత చేయండి :

| విటమిన్ లోపం | | ఆరోగ్య సమస్య |
|---|---|---|
| A. విటమిన్ ఎ | I. | బెరిబెరి |
| B. విటమిన్ బి1 | II. | రేచీకటి |
| C. విటమిన్ డి | III. | స్కర్వీ |
| D. విటమిన్ సి | IV. | రికెట్స్ (వంకర కాళ్ళ వ్యాధి) |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-I; B-III; C-II; D-IV
(2) A-III; B-II; C-I; D-IV
(3) A-II; B-I; C-III; D-IV
(4) A-II; B-I; C-IV; D-III

62. క్రింది వాటిలో ఏ రకమైన శక్తి నిల్వ సిస్టమ్ (energy storage system), ప్రస్తుతానికి అగ్రగామిగా ఎలక్ట్రిక్ వాహనాలలో ఉపయోగ పడుతున్నది ?

(1) లీథియం-అయాన్ బ్యాటరీ
(2) అల్ట్రాకెపాసిటర్స్
(3) లెడ్-యాసిడ్ బ్యాటరీ
(4) నికెల్-మెటల్ హైడ్రైడ్ బ్యాటరీ

63. భారత దేశ అడవి స్థాయి నివేదిక (India State of Forest Report, (ISFR)) 2021 ప్రకారం, దేశం యొక్క భౌగోళిక విస్తీర్ణములో అడవులు సుమారుగా ఆవరించి యున్న శాతం విలువ :

(1) 21·7%
(2) 25·6%
(3) 19·1%
(4) 23·1%

64. ఈ క్రింది వాటిలో ఏ సౌష్ఠవం జంతువులలో కనిపించదు ?

(1) ద్విపార్శ్విక సౌష్ఠవం
(2) వృత్తాకార సౌష్ఠవం
(3) కిరణ సౌష్ఠవం
(4) అసౌష్ఠవం

65. ఈ క్రింది ఉపగ్రహములను వాటిని ప్రయోగించిన సంవత్సరాలతో జతపరుచుము :

| ఉపగ్రహము | | ప్రయోగించిన సంవత్సరం |
|---|---|---|
| A. భాస్కర-II | I. | 1988 |
| B. జిశాట్-10 | II. | 1981 |
| C. ఐఆర్ఎస్-1A | III. | 1990 |
| D. ఇన్‌శాట్-1D | IV. | 2011 |
| | V. | 2012 |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-II; B-V; C-I; D-III
(2) A-V; B-II; C-IV; D-I
(3) A-IV; B-V; C-II; D-I
(4) A-II; B-III; C-I; D-IV

66. 4 మార్చి, 2024 రోజున, భారత దేశం యొక్క వేగవంతమైన స్వదేశీ బ్రీడర్ రియాక్టర్ (Breeder Reactor) లో మూల పదార్థాన్ని అమర్చడం, నిర్వహించబడిన ప్రదేశము :

(1) కల్పకమ్, తమిళనాడు
(2) తారాపూర్, మహారాష్ట్ర
(3) కైగా, కర్నాటక
(4) నరోరా, ఉత్తర్ ప్రదేశ్

67. క్రింది వాటిలో ఏ ప్రత్యేక హార్మోన్ కీటకానికి సంబంధించినది మరియు ప్రత్యేకంగా మొక్కల హార్మోన్ కాదు ?

(1) జువెనైల్
(2) సైటోకినిన్
(3) ఆక్సిన్
(4) గిబ్బెరిన్

68. పసుపు విప్లవానికి సంబంధించినది :

(1) గ్రుడ్డు ఉత్పత్తి
(2) నూనె గింజల ఉత్పత్తి
(3) జనుప నార ఉత్పత్తి
(4) పౌల్ట్రీ (Poultry) మరియు మాంసం ఉత్పత్తి

69. కోవాక్సిన్ (Covaxin) అనే స్వదేశీ COVID-19 టీకాను ఉత్పత్తి చేసిన భారతీయ సంస్థ :

I. భారత్ బయోటెక్ (Bharat Biotech)
II. సీరమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
III. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా – ఆస్ట్రా జెనికా
IV. భారత వైద్య పరిశోధన పాలక సంస్థ (Indian Council of Medical Research (ICMR)) – జాతీయ వైరాలజీ సంస్థ (National Institute of Virology (NIV))

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) II మరియు III (2) II మరియు IV (3) I మరియు IV (4) I మరియు III

70. విజయవంతంగా భారత చంద్ర లాండర్ చంద్రుని ఉపరితలాన్ని తాకడానికి సంబంధించిన క్రింది వ్యాఖ్యలను పరిశీలించుము :

A. దాని పేరు చంద్రయాన్-2.
B. 14 జూలై, 2023 రోజున సతీష్ ధావన్ వైమానిక కేంద్రం నుండి అది ప్రయోగించబడింది.
C. 23 ఆగస్ట్, 2023 రోజు ఇండియా కాలమానం ప్రకారం సాయంత్రం 6:00 గంటలకు అవుతూనే లూనార్ చంద్రున్ని తాకింది.

పై వ్యాఖ్యలనులోని ఏది/ఏవి సరియైనవి ?

(1) B మరియు C మాత్రమే (2) C మాత్రమే
(3) A మరియు C మాత్రమే (4) A మరియు B మాత్రమే

71. భారత్‌లోని X లో ఉన్న రామన్ ప్రయోగ సంస్థను 1948 లో Y స్థాపించారు. X మరియు Y లు వరుసగా :

(1) బెంగళూరు, విక్రమ్ సారాభాయ్ (2) త్రివేండ్రం, విక్రమ్ సారాభాయ్
(3) బెంగళూరు, సి.వి. రామన్ (4) త్రివేండ్రం, సి.వి. రామన్

72. త్రాగునీటి ప్రమాణము (BIS 10500 : 2012) మరియు అమోదయోగ్యమైన అవధులకు సంబంధించిన క్రింది వాటిని జతపరుచుము :

| లోహం | | అమోదయోగ్యమైన అవధి ($mg\ L^{-1}$) |
|---|---|---|
| A. Fe | I. | 5·0 |
| B. Mn | II. | 0·3 |
| C. Cu | III. | 0·05 |
| D. Zn | IV. | 0·1 |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-II; B-IV; C-III; D-I (2) A-IV; B-III; C-I; D-II
(3) A-II; B-III; C-I; D-IV (4) A-I; B-IV; C-II; D-III

3. ధ్రువ సుడిగుండం విచ్ఛిన్నము ఓజోన్ పొర క్షీణీకరణకు దోహదం చేస్తుంది ఎందుకంటే :

(1) ఓజోన్‌ను నాశనం చేసే క్లోరిన్ రూపాలను విక్షేపనం చేస్తాయి
(2) స్ట్రాటోస్ఫియర్ లోనికి అదనపు క్లోరీన్ ను విడుదల చేయటాన్ని ప్రేరేపిస్తుంది
(3) ఓజోన్‌ను తగ్గించు రసాయనాలను పోగు చేస్తాయి
(4) ఓజోన్‌ను తగ్గించు చర్యల వేగాలను పెంచుతాయి

4. కాంతి రసాయన స్మాగ్ ఏర్పడు అంచెలను సరియైన క్రమంలో అమర్చండి :

A. $NO_x$ మరియు VOC ల ఉద్గారము.
B. $NO_x$ మరియు VOC ల మధ్య చర్యవల్ల ఓజోన్ ఏర్పడుట.
C. ఓజోన్ మిగతా కలుషితాలతో చర్యనొంది $NO_2$ మరియు $O_2$ లను ఏర్పర్చుట.
D. $NO_2$ మరియు హైడ్రోకార్బన్ ల మధ్య చర్యవల్ల Peroxy Acyl Nitrate (PAN) ఏర్పడుట.

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) A, C, B, D (2) A, D, B, C (3) A, D, C, B (4) A, B, C, D

50. ఈ క్రింద వ్యాఖ్యలను గమనించండి :
A. పి.సి. మహలానోబిస్ అనునతను, అధిక ప్రజాదరణ కలిగి, కొత్త నమూనా పద్ధతులను పరిచయం చేయగల ఒక పేరున్న భారతీయ గణాంక శాస్త్రవేత్త.
B. మేఘనాథ్ సాహె భౌగోళిక శాస్త్రంలో భౌతిక పరిస్థితులను వివరించడాన్కి ఉపయోగించే సాహె సమీకరణల అభివృద్ధికి ప్రసిద్ధి చెందిన భౌగోళిక శాస్త్ర వేత్త.
పై వ్యాఖ్యలనులోని ఏది/ఏవి సరియైనవి ?
(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

51. భారత శాస్త్రీయ మరియు సాంకేతిక విజ్ఞాన విభాగం, శాస్త్రీయ మరియు సాంకేతిక విజ్ఞానానికి సంబంధించిన ఈ క్రింది కార్యక్రమాలను పరిగణించండి :
A. బలపరచడం, ఉన్నత స్థాయి చేర్పడం మరియు జీవనోపాధికై స్థానిక ఆవిష్కరణలను తీర్చి దిద్దడం
B. వికలాంగులకు, వృద్ధులకు సాంకేతిక విజ్ఞాన జోక్యం
C. గిరిజన విజ్ఞాన ప్రణాళిక
D. ప్రేరణాత్మక పరిశోధనలకై శాస్త్రీయ అనుసరణలను ఆవిష్కరించడం
పై వాటిలో ఏవి సరైనవి ?
(1) C మరియు D మాత్రమే
(2) B, C మరియు D మాత్రమే
(3) A, B మరియు D మాత్రమే
(4) A, B మరియు C మాత్రమే

52. భారతదేశంలో మరియు వెలుపల కృత్రిమ మేధస్సును ప్రోత్సహించడానికి ప్రారంభించబడిన కేంద్ర కార్యక్రమం పేరు ఏది ?
(1) INDIAai
(2) VIKASai
(3) AI4Bharat
(4) BHIMai

53. ఈ క్రింది నోబెల్ గ్రహీతల పేర్లను వారు బహుమతులు స్వీకరించిన కాలక్రమానుసారంగా అమర్చండి :
A. వెంకట్రామన్ రామక్రిష్ణన్
B. సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్
C. సి.వి. రామన్
D. హర్ గోబింద్ ఖొరానా
సరైన క్రమాన్ని ఎంచుకొనుము :
(1) A, B, D, C
(2) A, C, D, B
(3) C, D, B, A
(4) C, B, A, D

54. ఇస్రో రాకెట్ ల క్రమం, వాటి మూల్య భారం ఆధారంగా (తక్కువ నుండి ఎక్కువ) వరకు అమర్చుము :
I. ఉపగ్రహ ప్రయోగ వాహనం (SLV-3)
II. జియోసింక్రోనస్ ఉపగ్రహ ప్రయోగ వాహనం (GSLV)
III. పోలార్ ఉపగ్రహ ప్రయోగ వాహనం (PSLV-XL)
IV. ఆగ్ మెంటెడ్ ఉపగ్రహ ప్రయోగ వాహనం (ASLV)
సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) I, III, IV, II
(2) I, III, II, IV
(3) I, IV, III, II
(4) I, II, III, IV

55. భారతదేశ ఔషధ రంగమునకు సంబంధించి ఈ క్రింది వ్యాఖ్యలను గమనించండి :
*ధృవీకరణ (A) :*
భారతదేశ బ్యూరో ఆఫ్ ఫార్మా పిఎస్ యులు (PSUs) (BPPI) జన ఔషధి జనరిక్ ఔషధాల వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది.
*కారణం (R) :*
2024 మార్చి నాటికి ప్రధాన మంత్రి జన ఔషధ కేంద్రాల సంఖ్యను 10,000 కు పెంచాలని భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.
సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) (A) మరియు (R) రెండూ నిజము మరియు (R) అనేది (A)కు సరైన వివరణ.
(2) (A) మరియు (R) రెండూ నిజము, కానీ (R) అనేది (A)కు సరైన వివరణ కాదు.
(3) (A) నిజం, కానీ (R) నిజము కాదు.
(4) (A) నిజము కాదు, కానీ (R) నిజము.

75. వాతావరణ మార్పు ప్రభావానికి సంబంధించి సరియైన వ్యాఖ్యల సమితిని ఎన్నుకోండి :
(1) గ్లోబల్ ఉష్ణోగ్రత తగ్గడం, సముద్ర మంచు పెరగడం, ఉష్ణమండల అడవులు విస్తరణ కావడం
(2) వ్యవసాయ ఉత్పత్తి తగ్గడం, పునరుత్పాదక శక్తి వనరులు తగ్గడం, ధ్రువపు ఎలుగుబంటి జనాభా పెరగడం
(3) సముద్రమట్టం పెరగడం, ఎక్కువ తీవ్రమైన హరికేన్ లు (intense hurricanes), జాతుల (species) వలస
(4) సముద్రపు ఆమ్లత్వం తగ్గడం, $CO_2$ ఉద్గారం తగ్గడం, హిమనీనద (glacier) ద్రవ్యరాశి పెరగడం

76. గ్రీన్ హౌస్ వాయువులకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి సరియైనవి ?
A. గ్రీన్ హౌస్ వాయువులు భూమి నుండి వెలువడు అధిక (long) తరంగదైర్ఘ్యం గల వికీరణాన్ని శోషణం చేసుకొంటాయి.
B. భూమి ఉపరితలం మరియు వాతావరణం వేడి కావడానికి కారణము గ్రీన్ హౌస్ ఫలితము.
C. గ్రీన్ హౌస్ ప్రభావము వల్ల ఎల్ నినో (El Nino) ప్రభావము కలుగును.
D. క్యోటో (Kyoto) ప్రొటోకాల్ ప్రకారము ప్రత్యక్ష (direct) గ్రీన్ హౌస్ వాయువులు $CO_2$, $CH_4$, $SF_6$ మరియు $SO_2$.
సరైన సమాధానం :
(1) B మరియు C మాత్రమే
(2) A, B మరియు C మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే

77. సాధారణంగా ఉపయోగించు ఔషధాలు మరియు వాటి మొక్కల మూలం (sources) లను జతపరుచుము :

| ఔషధము | | మొక్క మూలం |
|---|---|---|
| A. పెన్ సిలిన్ | I. | వెల్వెట్ బీన్ |
| B. L-డోపా | II. | పసుపు పచ్చని (Yellow) సింకోనా |
| C. క్వినైన్ | III. | పెనిసిలియం ఫంజి |
| D. టాక్సోల్ | IV. | పసిఫిక్ యూ |

సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) A-IV; B-III; C-I; D-II
(2) A-III; B-I; C-II; D-IV
(3) A-III; B-IV; C-I; D-II
(4) A-I; B-II; C-III; D-IV

78. భారత దేశంలోని 'మాంగనీస్' ఖనిజానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలను పరిగణించుము :
A. భారత దేశంలో ఒడిషా అత్యధిక మాంగనీస్ నిల్వలు గల రాష్ట్రం.
B. మిశ్రమం రూపంలోని ఉక్కు-తయారీలో ఇది ముఖ్యమైన ఇన్ పుట్.
C. పైరోలుసైట్ అనేది మాంగనీస్ యొక్క ధాతువు.
D. గోండైట్ మరియు కొడురైట్ నిక్షేపాలు మాంగనీస్ ఖనిజంలో సమృద్ధిగా ఉన్నాయి.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి ?
(1) A మరియు B మాత్రమే
(2) A, B, C మరియు D
(3) A మాత్రమే
(4) A, B మరియు C మాత్రమే

79. ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ (MTHL) కు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిగణించుము :
A. ఇది ముంబై నగరాన్ని నవీ ముంబైతో కలిపే రహదారి వంతెన.
B. ఇది దక్షిణ ముంబైలోని, పరేల్ వద్ద ప్రారంభమై మరియు థానే క్రీక్ ను దాటి మరియు నావా షేవా సమీపంలోని చిర్లే గ్రామం వద్ద ముగుస్తుంది.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి ?
(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

80. కింది వ్యాఖ్యలను పరిగణించండి :
A. అశ్వారావుపేట అసెంబ్లీ నియోజక వర్గ ప్రాంతం తెలంగాణ రాష్ట్రానికి తూర్పు చివరి భాగం/సరిహద్దు వరకు విస్తరించి ఉంది.
B. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజక వర్గ ప్రాంతం తెలంగాణా రాష్ట్రానికి ఉత్తర చివరి భాగం/సరిహద్దు వరకు విస్తరించి ఉంది.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి ?
(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

81. 'ఆస్', 'అమన్' మరియు 'బోరో' అనే పదాలు, ఒక సంవత్సరంలో పండే ఏ పంటకు సంబంధించినవి ?

(1) పశ్చిమ బెంగాల్ లో పండే మూడు వరి పంటలు
(2) రాజస్థాన్ లో పండే మూడు మొక్క జొన్న పంటలు
(3) పంజాబ్ లో పండే మూడు గోధుమ పంటలు
(4) మహారాష్ట్రలో పండే మూడు పత్తి పంటలు

82. కింది వ్యాఖ్యలను పరిగణించుము :

A. కౌలాస్ నాలా మరియు బొగ్గులవాగు నీటి పారుదల ప్రాజెక్టులు గోదావరి నది బేసిన్ లో ఉన్నాయి.

B. కోటిపల్లి వాగు మరియు ఆసిఫ్ నహర్ నీటి పారుదల ప్రాజెక్టులు కృష్ణా నది బేసిన్ లో ఉన్నాయి.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి ?

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

83. 2011 భారత జనాభా లెక్కల ఆధారంగా, కింది జిల్లాల యొక్క అక్షరాస్యతా (%) ప్రకారం ఆరోహణ క్రమంలో అమర్చుము :

A. నాగర్ కర్నూల్ B. మెదక్ C. జోగులాంబ గద్వాల్ D. నారాయణపేట్ E. వనపర్తి

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) D, A, C, E, B
(2) C, A, D, E, B
(3) C, D, A, B, E
(4) C, D, E, B, A

84. కొప్పెన్ యొక్క శీతోష్ణస్థితి వర్గీకరణ ప్రకారం, తెలంగాణా రాష్ట్రంలో అత్యధిక భూభాగం దీని కిందికి వస్తుంది :

(1) తేమతో కూడిన ఉప ఉష్ణ మండల శీతోష్ణ స్థితి (CWa)
(2) ఉష్ణ (Hot) అర్ధ-శుష్క (semi-arid) శీతోష్ణ స్థితి (BShw)
(3) ఉష్ణ మండల సావన్నా శీతోష్ణ స్థితి (Aw)
(4) ఋతుపవన శీతోష్ణ స్థితి (Am)

85. కింది జాతీయ పార్కులు మరియు వాటి రాష్ట్రాలను జతపరుచుము :

| జాతీయ పార్కు | రాష్ట్రం |
|---|---|
| A. తడోబా జాతీయ పార్కు | I. కర్నాటక |
| B. మాధవ్ జాతీయ పార్కు | II. ఉత్తర ప్రదేశ్ |
| C. దుద్వా జాతీయ పార్కు | III. మహారాష్ట్ర |
| D. బందిపూర్ జాతీయ పార్కు | IV. మధ్య ప్రదేశ్ |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-III; B-IV; C-I; D-II
(2) A-III; B-IV; C-II; D-I
(3) A-IV; B-III; C-II; D-I
(4) A-I; B-IV; C-II; D-III

86. క్రింది వాటిలో ఏ ఫ్లూవియల్ (నదీకృత) భూస్వరూపాలు పునరుజ్జీవింపబడిన స్థలాకృతితో సంబంధం కలిగి ఉన్నాయి ?

A. ఇన్ గ్రోన్ మియాండర్
B. ఎన్ ట్రెంచడ్ మియాండర్
C. నిక్ పాయింట్
D. నాచురల్ లెవీస్

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B, C మరియు D మాత్రమే
(2) A, B మరియు C మాత్రమే
(3) A, B, C మరియు D
(4) A, C మరియు D మాత్రమే

87. కింది శీతోష్ణస్థితులలో దేనిని 'స్క్లెరోఫిల్' పర్యావరణ వ్యవస్థ లేదా బయోమ్ అని కూడా పిలుస్తారు ?

(1) టుండ్రా శీతోష్ణ స్థితి
(2) ఋతుపవన శీతోష్ణ స్థితి
(3) మధ్యధరా శీతోష్ణ స్థితి
(4) భూమధ్య రేఖ శీతోష్ణ స్థితి

88. కింది వ్యాఖ్యలను పరిగణించండి :

ధృవీకరణ (A) :

తేమతో కూడిన గాలి (పవనము) కదులుతూ ఏదైనా శిలాకృతి అవరోధాన్ని తాకి పైకి నెట్టబడినప్పుడు పర్వతీయ వర్షపాతం సంభవిస్తుంది.

కారణం (R) :

పర్వతీయ వర్షపాతం చాలా వరకు పవనాభిముఖం (windward) వైపు కురుస్తుంది, గాలి వెనక (leeward) వైపు పర్వత ప్రాంతం పొడిగా ఉండే అవకాశం ఉంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) (A) మరియు (R) రెండూ నిజం మరియు (R) అనేది (A)కు సరైన వివరణ.

(2) (A) మరియు (R) రెండూ నిజం, కానీ (R) అనేది (A)కు సరైన వివరణ కాదు.

(3) (A) నిజం, కానీ (R) తప్పు.

(4) (A) తప్పు, కానీ (R) నిజం.

89. ఖండతీరపు అంచులకు (Continental Shelf) సంబంధించి కింది వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

A. ఖండతీరపు అంచులు సముద్రపు నీటిలో మునిగి ఉన్న ఖండతీరపు ఉపాంత (మార్జినల్) ప్రాంతాలు.

B. ఖండతీరపు అంచులు దక్షిణ అమెరికా పశ్చిమ తీరం వెంబడి చాలా వెడల్పుగా మరియు విస్తృతంగా ఉంటాయి ఇక్కడ ఎత్తైన పర్వతాలు తీరానికి చాలా దగ్గరగా మరియు సమాంతరంగా ఉంటాయి.

C. న్యూఫౌండ్ ల్యాండ్ చుట్టూ విస్తృతమైన ఖండతీరపు అంచులు కనిపిస్తాయి.

D. అనేక ఉపాంత సముద్రాలు ఉత్తర అట్లాంటిక్ యొక్క ఖండతీరపు అంచులలో ఉన్నాయి.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు C మాత్రమే (2) A, B, C మరియు D

(3) A మరియు B మాత్రమే (4) A, C మరియు D మాత్రమే

90. తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక మరియు గణాంక డైరెక్టరేట్ ప్రచురించిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థ తాత్కాలిక అంచనాలు–202 ప్రకారం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. 2022 – 23 లో తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP) ప్రస్తుత ధరలలో 13 లక్షల కోట్ల రూపాయల కంటె ఎక్కువగా ఉంది.

B. 2022 – 23 లో తెలంగాణ యొక్క పారిశ్రామిక రంగం 13% వృద్ధి రేటును సాధించింది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ కాదు (3) A మాత్రమే (4) A మరియు B రెండూ

91. సుస్థిరాభివృద్ధి లక్ష్యం 2 యొక్క సాధించిన పురోగతికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. 2030 నాటికి ప్రపంచం శూన్య లేదా సున్నా ఆకలి లక్ష్యాన్ని సాధించే పరిస్థితిలో లేదు.

B. వివిధ రకాలుగా ఉన్న పోషకాహారలోపం యొక్క భారం ఒక సవాలుగా ఉంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B మాత్రమే (2) A మరియు B రెండూ కాదు (3) A మాత్రమే (4) A మరియు B రెండూ

92. గృహ వినియోగ వ్యయ సర్వే 2022 – 23 ప్రకారం, క్రింది వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

A. చత్తీస్ ఘడ్ యొక్క గ్రామీణ మరియు పట్టణ ప్రాంత నెలసరి తలసరి వ్యయం (MPCE) అతి తక్కువగా ఉంది.

B. మేఘాలయాలో గ్రామీణ-పట్టణ ప్రాంతాల మధ్య సగటు నెలసరి తలసరి వ్యయంలో తేడా అతి తక్కువగా ఉంది.

C. సిక్కిం యొక్క గ్రామీణ మరియు పట్టణ నెలసరి తలసరి వ్యయం అతి ఎక్కువగా ఉంది.

D. చండీఘడ్ యొక్క నెలసరి తలసరి వ్యయం పట్టణ ప్రాంతాలలో అతి తక్కువగా ఉంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B మరియు C మాత్రమే (2) B మరియు D మాత్రమే

(3) A మరియు B మాత్రమే (4) A మరియు C మాత్రమే

93. తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ్య చిత్రం–2023 ప్రకారం, తెలంగాణలోని జిల్లాలు మరియు వాటి యొక్క ప్రస్తుత ధరలలో స్థూల జిల్లా దేశీయోత్పత్తి (మొదటి సవరించిన అంచనా) 2021 – 22 కి సంబంధించిన క్రింది జతలలో ఏవి ఒప్పుగా జతపరచబడినాయి ?

| జిల్లా పేరు | | స్థూల జిల్లా దేశీయోత్పత్తి (₹ లక్షల కోట్లు సుమారుగా) |
|---|---|---|
| A. హైదరాబాద్ | : | ₹ 1·86 |
| B. రంగారెడ్డి | : | ₹ 2·20 |
| C. మేడ్చల్ – మల్కాజ్ గిరి | : | ₹ 1·20 |
| D. ఆదిలాబాద్ | : | ₹ 1·05 |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) C మరియు D మాత్రమే
(2) A మాత్రమే
(3) A, B మరియు D మాత్రమే
(4) B మరియు C మాత్రమే

94. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే–5 ప్రకారం, 2019 – 21 మధ్య మొత్తం జనాభాలో బహుముఖ పేదరిక శాతం ఆధారంగ క్రింది రాష్ట్రాలను అవరోహణ క్రమంలో అమర్చుము :

A. మేఘాలయ B. ఉత్తర ప్రదేశ్ C. ఝార్ఖండ్ D. బీహార్

సరైన క్రమాన్ని ఎంచుకొనుము :

(1) B, C, D, A (2) D, A, B, C (3) A, B, C, D (4) D, C, A, B

95. మధ్యంతర కేంద్ర బడ్జెట్ 2024 – 25 కి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. కేంద్ర బడ్జెట్ మొత్తం వ్యయంలో లింగ బడ్జెట్ వాటా 6% కంటె ఎక్కువగా ఉంది.
B. అంచనా వేయబడిన ద్రవ్యలోటు స్థూల దేశీయోత్పత్తిలో 5% కంటె ఎక్కువగా ఉంది.
C. అంచనా వేయబడిన పన్నురాబడి 25 లక్షల కోట్ల రూపాయల కంటె తక్కువగా ఉంది.
D. 2023 – 24 బడ్జెట్ అంచనాలతో పోల్చినప్పుడు, 2024 – 25 బడ్జెట్ లో లింగ బడ్జెట్ కేటాయింపు 20% ఎక్కువగా ఉంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B మరియు C మాత్రమే
(2) A, B మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) C మరియు D మాత్రమే

96. భారత దేశ పంచవర్ష ప్రణాళికలకు సంబంధించి క్రింది వ్యాఖ్యాలలో ఏవి ఒప్పు ?

A. 'పేదరిక నిర్మూలన' అనేది ఐదవ పంచవర్ష ప్రణాళిక యొక్క ప్రధాన ఉద్దేశాలలో ఒకటి.
B. స్థిరత్వంతో కూడిన వృద్ధిని సాధించటం నాల్గవ పంచవర్ష ప్రణాళిక యొక్క ఉద్దేశాలలో ఒకటి.
C. ఏడవ పంచవర్ష ప్రణాళిక ఆహారం, ఉపాధి మరియు ఉత్పాదకతపై దృష్టిసారించింది.
D. సమ్మిళిత వృద్ధి (Inclusive Growth) ని సాధించటం తొమ్మిదవ ప్రణాళిక యొక్క ప్రధాన ఉద్దేశం.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు C మాత్రమే
(2) A, B, C మరియు D
(3) B, C మరియు D మాత్రమే
(4) A మరియు D మాత్రమే

97. 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, 10 ఫెబ్రవరి, 2024 నాడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రకారం, అంచనా వేయబడిన మొత్తం వ్యయం సుమారుగా :

(1) ₹ 2·40 లక్షల కోట్లు
(2) ₹ 2·39 లక్షల కోట్లు
(3) ₹ 2·95 లక్షల కోట్లు
(4) ₹ 2·76 లక్షల కోట్లు

98. తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2023 లో అందజేసిన దత్తాంశం ప్రకారం, 2022 – 23 లో తెలంగాణ రాష్ట్ర ద్వితీయ రంగం యొక్క స్థూల రాష్ట్ర విలువ మదింపు (ప్రస్తుత ధరలలో మరియు తాత్కాలిక ముందస్తు అంచనాలు) లో నిర్మాణ రంగం (ద్వితీయ రంగంలో ఒక ఉపరంగం) యొక్క వాటా సుమారుగా :

(1) 14% (2) 23% (3) 27% (4) 19%

99. ఈ క్రింది పథకాలలో ఏది రసాయన-రహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించటానికి ఉద్దేశించబడినది ?

(1) వ్యవసాయ యాంత్రీకరణ పథకం
(2) వికసిత్ కిసాన్ భారత్ పథకం 2·0
(3) భారతీయ ప్రాకృతిక్ కృషి పద్ధతి
(4) వ్యవసాయదారుల-ఉత్పత్తిదారుల సంస్థ పథకం

100. క్రింది ప్రతిపాదనలను పరిగణించండి :
A. బ్రిటీష్ ప్రభుత్వంపై ఉన్న విస్తృతమైన అసంతృప్తిని తెలియ జేయుటకు మహాత్మా గాంధీ 'ఇండియన్ ఒపీనియన్' అనే పుస్తకమును రచించెను.
B. 1909 లో, మహాత్మా గాంధీ గుజరాతీ భాషలో రచించిన 'హింద్ స్వరాజ్' ను బొంబే ప్రభుత్వంచే నిషేదించబడినది ఆపై దీనిని 1910 లో లండన్ లో ఆంగ్లంలో ప్రచురించారు.
పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరైనవి ?
(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

101. ఈ క్రింది వాటిని స్థాపించిన సంవత్సరం ప్రకారం కాలక్రమానుసారంగా అమర్చండి :
A. ఆలీఘర్ సైంటిఫిక్ సొసైటీ
B. బెనారస్ డిబేటింగ్ క్లబ్
C. బీహార్ సైంటిఫిక్ సొసైటి
D. సొసైటి ఫర్ ట్రాన్స్ లేటింగ్ యురోపియన్ సైన్సెస్
E. ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్
సరైన క్రమాన్ని ఎంచుకొనుము :
(1) B, C, D, A, E
(2) D, B, A, C, E
(3) D, E, A, B, C
(4) B, E, A, D, C

102. కాకతీయుల కాలంనాటి మతపరమైన పరిస్థితుల గురించి ఈ క్రింది ప్రతిపాదనలను పరిగణించండి :
A. శైవ మతం వర్ధిల్లింది.
B. జైన దేవాలయాలు ధ్వంసమైనాయి.
C. కాకతీయుల శాసనాలలో వైష్ణవాచార్యుల పేర్లను ప్రస్తావించలేదు.
D. సాధారణంగా శైవులు మరియు వైష్ణవుల మధ్య ఎటువంటి విభేధాలు లేవు.
పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?
(1) A, B మరియు C మాత్రమే
(2) B మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B, C మరియు D

103. భారత జాతీయ సైన్యం (ఇండియన్ నేషనల్ ఆర్మీ) కి సంబంధించి ఈ క్రింది ప్రతిపాదనలలో ఏవి సరైనవి ?
A. భారత జాతీయ సైన్యంలో పోరాట దళములకు గాంధీ, సుభాష్ మరియు రాణి ఝాన్సీ పేర్లు పెట్టడం జరిగింది.
B. భారత జాతీయ సైన్యంలో నినాదాలు 'జై హింద్' మరియు 'ఢిల్లీ దూర్ హై' (ఢిల్లీ దూరంగా ఉంది).
C. రాష్ బెహారీ బోస్, సుభాష్ చంద్రబోస్ కు నాయకత్వమును అప్పగించెను.
D. భారత జాతీయ సైన్యం కెప్టెన్ మొహన్ సింగ్ సైనికాధికారి.
సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) A, C మరియు D మాత్రమే
(2) A, B, C మరియు D
(3) A మరియు B మాత్రమే
(4) B, C మరియు D మాత్రమే

104. ప్రథమ తెలుగు టాకీ సినిమా "భక్త ప్రహ్లాద" ని ఏ స్టూడియో నిర్మించింది ?
(1) భారత్ మూవీటోన్
(2) మద్రాస్ జాతీయ థియేటర్
(3) రంజిత్ మూవీటోన్
(4) మదన్ థియేటర్స్

105. ఈ క్రింది చిత్ర లేఖనములలో రాజా రవి వర్మచే చిత్రింపబడినవి ఏవి ?
A. ఆలోచనలలో మునిగి పోయిన మహిళ
B. నాయర్ మహిళ
C. వధువు మరియు ఇద్దరు సహచరులు
D. దేవాలయం వద్ద భిక్ష ఇస్తున్న మహిళ
సరైన సమాధానం :
(1) A, B మరియు C మాత్రమే
(2) A, C మరియు D మాత్రమే
(3) B, C మరియు D మాత్రమే
(4) A, B మరియు D మాత్రమే

106. ఈ క్రింది వాటిని జతపరుచుము :

| | | | |
|---|---|---|---|
| A. | భవభూతి | I. | దేవీచంద్రగుప్త |
| B. | హర్షవర్ధన | II. | మాలతీమాధవ |
| C. | మహేంద్ర విక్రమవర్మన్ | III. | మత్తవిలాస |
| D. | విశాఖ దత్త | IV. | నాగనంద |

సరైన సమాధానం ఎంచుకొనుము :
(1) A-II; B-IV; C-III; D-I
(2) A-III; B-II; C-IV; D-I
(3) A-III; B-IV; C-II; D-I
(4) A-II; B-I; C-III; D-IV

**107.** రాజా రాం మోహన్ రాయ్‌కి సంబంధించి ఈ క్రింది ప్రతిపాదనలలో ఏది/ఏవి సరైనది/సరైనవి ?

A. ఆయన బహుభార్యత్వాన్ని అనుకూలించారు.

B. ఆయన 1825 లో వేదాంత కళాశాలను స్థాపించారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B మాత్రమే
(2) A మరియు B రెండూ కావు
(3) A మాత్రమే
(4) A మరియు B రెండూ

**108.** ఆరుగురు వ్యక్తులు P, Q, R, S, T మరియు U లు ఒక గుండ్రని బల్ల చుట్టూ కూర్చున్నారు. P, Q మరియు R లు కేంద్రాభిముఖంగా కూర్చొనగా, మిగతా ముగ్గురు తమ వీపుభాగం కేంద్రాభిముఖంగా ఉండేట్లు కూర్చున్నారు. U కు ఎదురుగా ఉన్న వ్యక్తి P కు ఎడమవైపు రెండో స్థానంలో ఉన్నాడు. P కు ఎదురుగా ఉన్న T అనువ్యక్తి U కు ఎడమ వైపున రెండో స్థానంలో ఉన్నాడు. T మరియు S లు Q కు చెరోప్రక్కన ఉన్నచో, R కు ఎదురుగా ఉన్నది ఎవరు ?

(1) T
(2) P
(3) S
(4) Q

**109.** ఇద్దరు వ్యక్తులు A మరియు B ల మధ్య బంధుత్వాన్ని తెలిపే గుర్తులను క్రింద వివరించడమైనది :

A + B అంటే B యొక్క తల్లి A.

A – B అంటే B యొక్క సోదరుడు A.

A @ B అంటే B యొక్క తండ్రి A.

A & B అంటే B యొక్క సోదరి A.

A % B అంటే B యొక్క కూతురు A.

పైన ఇవ్వబడిన గుర్తులను ఆధారంగా చేసుకొని ఇవ్వబడిన నలుగురు వ్యక్తులైన P, Q, R మరియు S లకు సంబంధించి, క్రింది వాటిలో ఏది S యొక్క అత్త P అని చూపుతుంది ?


(1) P & Q + R @ S
(2) P + Q – R @ S
(3) P – Q + R & S
(4) P + Q @ R % S

**110.** దిగువున :: కి ఇరువైపుల రెండు పదాలు ఇవ్వబడ్డాయి. మొదటి రెండు పదాలు ఒక నిర్దిష్ట నియమాన్ని పాటిస్తూ ఒకదానితో మరియొకదానితో సంబంధాన్ని కల్గి ఉన్నాయి. అదే సారూప్యతను కల్గి ఉంటూ, 3వ పదం తో అదే నియమాన్ని పాటించే 4వ పదం :


(2, 3, 5) : (5, 7, 11) : : (11, 13, 17) : ?


(1) (17, 19, 21)
(2) (17, 23, 29)
(3) (17, 21, 23)
(4) (17, 19, 23)


**111.** 1 నుండి 6 అంకెలతో సూచించే ముఖాలు గల ఒకే పాచిక యొక్క విభిన్న భంగిమలు క్రింద ఇవ్వబడినవి.





ఈ పాచికను విప్పినపుడు, క్రింది వాటిలో దేనిగా కనిపిస్తుంది ?

(1) 


(2) 


(3) 


(4) 


**112.** తన ఇంటికి తూర్పు దిక్కున 200 మీ. దూరంలో గల క్రీడామైదానంకు రాహుల్ నడక ప్రారంభించాడు. 60 మీ. నడిచాక అతను ఎడమవైపుకు తిరిగి 20 మీ. నడిచెను. అతను అక్కడ నుండి కుడివైపుకు తిరిగి 40 మీ. నడిచెను. మళ్ళీ అతను కుడివైపుకు తిరిగి 40 మీ. నడిచెను. ఆపై ఎడమవైపుకు తిరిగి 20 మీ. నడిచాక మరోసారి ఎడమవైపుకు తిరిగి మరో 20 మీ. నడిచి P అనే బిందువును చేరాడు.అపుడు అతను క్రీడామైదానాన్ని చేరుకోవడానికి పర్చే మిగిలిన దూరానికి మరియు అతను P బిందువు వరకు నడిచిన మొత్తం దూరానికి గల నిష్పత్తి ఎంత ?

(1) 2 : 5
(2) 1 : 2
(3) 1 : 5
(4) 3 : 5

113. క్రింది శ్రేణిలో తరువాతి సంఖ్యని కనుక్కోండి :

1, 3, 15, 45, 101, 191, ______

(1) 321 (2) 323 (3) 320 (4) 322

114. క్రింది వాటిలో మొదటి పదానికి ఒక ఖచ్చితమైన నియమాన్ని ఉపయోగించి రెండో పదం రాయబడింది. అదే నియమాన్ని మూడో పదానికి ఉపయోగిస్తే వచ్చేదే నాల్గవ పదమైతే, '?' స్థానంలో రావలసిన పదం :

SELECT : TIUUBD : : FORMAT : ?

(1) GSACZE (2) GSABZD (3) GSACXD (4) GSACZD

115. క్రింది వాటిలో ప్రవచనము (లు) ఏది/ఏవి నిజం ?

I. 2024 సంవత్సరంలో 53 సోమవారాలు కలవు.

II. 2027 సంవత్సరంలో 53 శనివారాలు కలవు.

III. 2028 సంవత్సరం శనివారంతో ముగుస్తుంది.

సరైన సమాధానము ఎన్నుకొనుము :

(1) II మాత్రమే నిజం. (2) I మరియు II మాత్రమే నిజం.

(3) I మాత్రమే నిజం. (4) I, II మరియు III లు అన్నీ నిజమే.

116. ఒక పరీక్షలో, 27 మంది విద్యార్థులు ఇంగ్లీష (E) లో ఉత్తీర్ణులు అయ్యారు, 29 మంది విద్యార్థులు హిందీ (H) లో ఉత్తీర్ణులయ్యారు, 25 మంది విద్యార్థులు తెలుగు (T) లో ఉత్తీర్ణులయ్యారు, 10 మంది విద్యార్థులు E మరియు H లలో; 8 మంది H మరియు T లలో మరియు 6 మంది E మరియు T లలో ఉత్తీర్ణులయ్యారు. ప్రతీ ఒక్క సబ్జెక్టులో ఆ సబ్జెక్టు మాత్రమే ఉత్తీర్ణులైనవారి సంఖ్య, ప్రతి సబ్జెక్టుకు సమానంగా 15 గా ఉంది. అన్ని (మూడు) సబ్జెక్టుల పరీక్షలు రాసిన మొత్తం విద్యార్థుల సంఖ్య 70.

క్రింది జాబితా A ను జాబితా B తో జతపరుతుము :

| *జాబితా A* | | *జాబితా B* | |
|---|---|---|---|
| A. | T మరియు H లలో ఉత్తర్ణులై, E లో ఉత్తర్ణులు కాని విద్యార్థుల సంఖ్య | I. | 9 |
| B. | మూడు సబ్జెక్టుల్లోనూ ఫెయిల్ అయిన విద్యార్థుల సంఖ్య | II. | 12 |
| C. | మూడు సబ్జెక్టుల్లోనూ ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య | III. | 16 |
| D. | రెండు సబ్జెక్టుల్లో మాత్రమే ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య | IV. | 34 |
| | | V. | 4 |

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

(1) A-II; B-III; C-IV; D-V (2) A-IV; B-I; C-V; D-II

(3) A-IV; B-II; C-III; D-I (4) A-I; B-III; C-IV; D-V

117. క్రింది పట్టికలో, మూడో నిలువు వరసలోని సంఖ్యలు తత్సంబంధిత మొదటి మరియు రెండో నిలువు వరసలోని సంఖ్యలతో ఒక ఖచ్చితమైన సంబంధాన్ని కలిగి ఉన్నాయి. '?' స్థానంలో సరిపోయే సంఖ్యను కనుక్కోండి.


| | | |
|---|---|---|
| 2209 | 784 | 15 |
| 3249 | 1444 | 19 |
| 4489 | ? | 13 |

(1) 1140 (2) 3016 (3) 3254 (4) 2918

118. ఒక గడియారం ఉ 7:42 చూపుతున్నప్పుడు దాని గంటల మరియు నిమిషాలు ముల్లుల మధ్య కోణం $x^\circ$ మరియు సా. 5:18 సమయాన ఆ రెండు ముళ్ళ మధ్య కోణం $y^\circ$. $x^\circ$ మరియు $y^\circ$ ల మొత్తం :

(1) 30°  (2) 54°  (3) 72°  (4) 43°


119. ఆరు సంవత్సరాలలో ఒక బ్రాండ్ కార్ల ఉత్పత్తి మరియు అమ్మకాలకు సంబంధించిన వివరాలను క్రింది రేఖాచిత్రంలో ఇవ్వబడ్డాయి. రేఖాచిత్రాన్ని జాగ్రత్తగా చదివి ఇచ్చిన ప్రశ్నకు జవాబునిమ్ము.




ఆరు సంవత్సరాల కాల వ్యవధిలో కార్ల ఉత్పత్తి మరియు అమ్మకాల సగటుల బేధం ?

(1) 420  (2) 380  (3) 450  (4) 400

20. క్రింది పటములో, సంవత్సరములు 2000 – 2005 కాలంలో, ఒక కంపెనీ యొక్క దిగుమతి విలువ మరియు ఎగుమతివిలువల నిష్పత్తులు ఇవ్వబడినవి.




సంవత్సరము 2002 లో దిగుమతుల విలువ ₹ 250 కోట్లు, మరియు సంవత్సరములు 2002 మరియు 2003 ల్లో మొత్తము ఎగుమతుల విలువ ₹ 500 కోట్లు అయితే, 2003 లో దిగుమతి విలువ (₹ కోట్లలో) :

(1) 500  (2) 420

(3) 525  (4) 450

1. ఒక కళాశాలలోని ఒక డిగ్రీ కోర్సులో భౌతిక శాస్త్రాన్ని మాత్రమే ఎంచుకున్న వారి సంఖ్య రసాయన శాస్త్రాన్ని ఎంచుకున్న విద్యార్థుల సంఖ్యకు రెట్టింపు. రసాయనశాస్త్రం మాత్రమే ఎంచుకున్న విద్యార్థుల సంఖ్య, భౌతిక మరియు రసాయన శాస్త్రాలను రెంటినీ ఎంచుకున్న విద్యార్థుల సంఖ్యకు రెట్టింపు. భౌతిక మరియు రసాయన శాస్త్రాలు రెంటినీ ఎంచుకున్న విద్యార్థుల సంఖ్యకు భౌతిక శాస్త్రంను ఎంచుకున్న విద్యార్థుల సంఖ్య ఎన్ని రెట్లు ?

(1) 7  (2) 3  (3) 5  (4) 6

**122.** క్రింది సంకలనాన్ని పరిశీలించండి :

$$\begin{array}{r} \quad A\ B\ C\ 9 \\ +\ C\ A\ B\ 8\ B \\ \hline B\ 2\ 9\ 2\ C \end{array}$$

A, B మరియు C లు 0 నుండి 9 అంకెలలోని మూడు విభిన్న అంకెలను తెలుపుతాయి.
క్రింది వాటిలోని రెండు అసమానతలలో ఏది/ఏవి సరైనవి ?

I. $A + B - C \leq 7$

II. $2A - 3B < 4C$

(1) II మాత్రమే సరైనది.
(2) I మరియు II ల్లో ఏదీ సరైనది కాదు.
(3) I మాత్రమే సరైనది.
(4) I మరియు II లు రెండూ సరైనవి.

**123.** క్రింది అక్షర శ్రేణిలో ఆరు ఖాళీ స్థలాలు ఇవ్వ బడ్డాయి. వీటిని సరైన అక్షరాలతో నింపటం ద్వారా వచ్చే శ్రేణి ఖచ్చితమైన నియమాన్ని పాటించే విధంగా ఉంటుంది. ఆ శ్రేణి ఖచ్చితమైన నియమాన్ని పాటించేట్లుగా సరైన ఐచ్ఛిక ఎన్నుకోండి.

xy _ yz _ z _ yxy _ y _ xz _ y

(1) z, x, x, z, z, x
(2) z, x, y, y, z, x
(3) x, x, x, y, y, z
(4) x, y, z, x, y, z


**124.** విభిన్న వృత్తులకు చెందిన 2780 మంది సభ్యులను కలిగిన ఒక క్లబ్బులోని సభ్యుల వివరాలు క్రింది పట్టిక చూపబడినవి :

| వృత్తి | సభ్యుల సంఖ్య | పురుషులు, మహిళల నిష్పత్తి |
|---|---|---|
| డాక్టర్లు | 750 | 3 : 2 |
| ఇంజనీర్లు | 990 | 4 : 1 |
| లాయర్లు | 270 | 5 : 4 |
| ప్రొఫెసర్లు | 770 | 4 : 3 |

పురుషులు మరియు మహిళల సభ్యుల సంఖ్యల భేదం ఎంత ?

(1) 888
(2) 884
(3) 880
(4) 882

**125.** ఒక దుకాణంలో వివిధ కూరగాయల అమ్మకాలకు సంబంధించిన వివరాలు క్రింది 'పై' (Pie) చిత్రంలో చూపబడ్డాయి :




క్రింది ప్రవచనాలను పరిగణించండి :

A. గుమ్మడి మరియు మునగ అమ్మకాల మొత్తం క్యాబేజీ అమ్మకానికి సమానం.

B. క్యాబేజీ కన్న ఎక్కువగా బీన్స్ ను ప్రజలు కొంటున్నారు.

C. ఆ దుకాణంలో అన్నింటికన్న ఎక్కువగా అమ్ముడయ్యేది ఆలుగడ్డలే.

D. ఆలుగడ్డలు మరియు బీన్స్ మొత్తం అమ్మకాలలో సగం వాటాను కలిగి ఉన్నాయి.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(1) C మరియు D మాత్రమే
(2) A మరియు D మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే

126. y > x అవుతుందా ?

ప్రవచనాలు :

I. $x \neq 0, xy > xq \Rightarrow y < q$

II. $y \neq 0, \frac{l}{y} < \frac{x}{y} \Rightarrow l < x$

క్రింది ఇచ్చికాలలో సరైన దాన్ని ఎన్నుకోండి :

(1) ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి II మాత్రమే సరిపోతుంది.
(2) I కాని లేదా II కాని ఏవీ ప్రశ్నకు సమాధానం ఇవ్వలేవు.
(3) ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి I మాత్రమే సరిపోతుంది.
(4) I మరియు II లు కలిసి మాత్రమే ప్రశ్నకు జవాబుని ఇవ్వగలవు.

127. ప్రశ్న : ఆ సంవత్సరం లీపు సంవత్సరమా ?

I. ఆ సంవత్సరంలో జనవరి 1 మరియు డిసెంబరు 31 అనేవి వారంలోని ఒకే రోజు కావు.
II. ఆ సంవత్సరంలో 53 ఆదివారాలు కలవు.

క్రింది వాటిలో సరైన ఎంపికను ఎంచుకోండి :

(1) II మాత్రమే ప్రశ్నకు జవాబుని ఇవ్వగలదు.
(2) I మరియు II లు రెండు కలిపికూడా ప్రశ్నకు సమాధాన మివ్వలేవు.
(3) I మాత్రమే ప్రశ్నకు జవాబుని ఇవ్వగలదు.
(4) I మరియు II లు రెండూ కలిసి ప్రశ్నకు సమాధానం ఇవ్వగలవు.

128. A = x యొక్క 20% + y యొక్క 80%
మరియు B = x యొక్క 70% + y యొక్క 30%
ఇక్కడ x, y కంటె ఎక్కువగా ఉంటుంది.
ఒకవేళ, (x – y) యొక్క k% అనేది (B – A) అయితే, k యొక్క విలువ ఎంత ?

(1) 30 (2) 50 (3) 20 (4) 40

129. క్రింది ప్రవచనాలను పరిగణించండి :

I. అక్షరాస్యత అధికంగా ఉన్న ఒక రాష్ట్రంలో మహిళలపై నేరాలు తక్కువగా ఉన్నాయి.
II. అధిక అక్షరాస్యత మెరుగైన ఆర్థిక వ్యవస్థని ఇస్తుంది.

ప్రవచనాలను జాగ్రత్తగా చదివి, క్రిందివాటిలో సరైన ఇచ్చికాన్ని ఎన్నుకోండి.

(1) II కారణం కాగా, దాని మూలంగా I ప్రభావం చూపుతుంది.
(2) ఒకే కారణం చేత I మరియు II లు స్వతంత్ర ప్రభావాలు అవుతాయి.
(3) I కారణం కాగా, దాని మూలంగా II ప్రభావాన్ని చూపుతుంది.
(4) స్వతంత్ర కారణాల మూలంగా I మరియు II లు రెండూ ప్రభావాన్ని చూపుతాయి.

130. క్రింది ప్రవచనాలను మరియు తీర్మానాలను పరిగణించండి. ప్రవచనాలను అనుసరించే సరైన తీర్మానాన్ని/తీర్మానాల్ని కనుక్కోండి :

ప్రవచనాలు :

I. కొందరు ఉద్యోగులు మేనేజర్లు.
II. మేనేజర్లందరూ ఇంజనీరింగ్ పట్టభద్రులే.

తీర్మానాలు :

P. ఉద్యోగులందరూ ఇంజనీరింగ్ పట్టభద్రులు.
Q. ఇంజనీరింగ్ పట్టభద్రులందరూ మేనేజర్లు.
R. కొందరు ఉద్యోగులు ఇంజనీరింగ్ పట్టభద్రులు.

అత్యంత అనుకూలమైన ఇచ్చికాన్ని ఎంచుకోండి :

(1) R మరియు P లు మాత్రమే
(2) P మాత్రమే
(3) R మాత్రమే
(4) P మరియు Q లు మాత్రమే

**131.** నిజం అనుకున్న ఒక ప్రవచనం మరియు దాని క్రింద రెండు ఊహలు ఇవ్వబడ్డాయి. ఇచ్చిన ప్రవచనములో ఏ ఊహ(లు) ఇమిడి ఉన్నాయో తెలపండి.

ప్రవచనం :

ఒక కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగింది.

ఊహలు :

I. చాలా మంది విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్తున్నారు.

II. ఇంతకు మునుపటికంటె ఈ సారి విద్యార్థులు ఎక్కువ సామర్థ్యంతో చదివారు.

సరైన ఎంపికను ఎన్నుకొనుము :

(1) II మాత్రమే ఇమిడి ఉంటుంది
(2) I మరియు II ల లో ఏదీ ఇమిడి ఉండదు
(3) I మాత్రమే ఇమిడి ఉంటుంది
(4) I మరియు II లు రెండూ ఇమిడి ఉంటాయి

**132.** క్రింది ప్రవచనాన్ని మరియు తీర్మానాలను పరిగణించండి. ప్రవచనాన్ని అనుసరించే సరైన తీర్మానాన్ని/తీర్మానాల్ని కనుక్కోండి :

ప్రవచనం :

నేడు, కొన్ని భారతీయ క్రీడల పరిస్థితి ఒకప్పటిలా లేవు. ఫుట్ బాల్, హాకీ లాంటి క్రీడల్లో గతంలో భారత ఎన్నో గణనీయమైన విజయాలను సాధించింది.

తీర్మానాలు :

I. మనదేశంలో ప్రస్తుతం, ఫుట్ బాల్, హాకీ క్రీడలలో మంచి ఆటగాళ్ళు లేరు.

II. గత కొన్ని సంవత్సరాల్లో ఫుట్ బాల్, హాకీ క్రీడల్లో భారత్ చాలా అపజయాలను చవిచూసింది.

సరైన ఎంపికను ఎన్నుకోండి :

(1) II మాత్రమే
(2) I మరియు II ల లో ఏవీ కావు
(3) I మాత్రమే
(4) I మరియు II లు రెండూ

**133.** జాతీయ ఆహార భద్రత చట్టం, 2013 (NFSA) కు సంబంధించి క్రింది వాక్యాలలో ఏది/ఏవి ఒప్పు ?

A. ఇది మొత్తం గ్రామీణ జనాభాలో 75% వరకు కవరేజీని అందిస్తుంది.

B. ఇది రెండు విభాగాల లబ్ధిదారులు, i.e. అంత్యోదయ అన్న యోజన (AAY) గృహస్థులు మరియు ప్రాధాన్యత కలిగిన గృహస్థులకు వర్తిస్తుంది.

C. గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులు స్థానిక అంగన్ వాడిలలో ఉచిత భోజనం మరియు ప్రసూతి ప్రయోజనాలు పొందడానికి అర్హులు కాదు.

D. దీనిలో మధ్యాహ్న భోజన పథకం మాత్రమే వుంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B మాత్రమే
(2) A మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B, C మరియు D

**134.** ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన (PM-AJAY) గురించిన ఈ క్రింది లక్ష్యాలలో ఏవి సరైనవి ?

A. షెడ్యూల్డ్ కులాల ప్రజలు అధికంగా ఉన్న గ్రామాలలో తగిన మౌలిక సదుపాయాలు మరియు అవసరమైన సేవలను నిర్ధారించడం ద్వారా సామాజిక-ఆర్థిక అభివృద్ధి సూచికలను మెరుగు పరచడం.

B. అక్షరాస్యతను పెంపొందించడం మరియు నివాస సౌకర్యాలతో కూడిన పాఠశాల మరియు ఉన్నత విద్యాసంస్థలలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల నమోదును ప్రోత్సహించడం.

C. నైపుణ్యాభివృద్ధి ద్వారా అదనపు ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా షెడ్యూల్డ్ కుల కమ్యూనిటీల పేదరికాన్ని తగ్గించడం.

D. మూడు కేంద్ర ప్రాయోజిత పథకాలు – ప్రధాన మంత్రి అభ్యుదయ గ్రామ యోజన (PMAGY) మరియు బాబు జగ్జీవన్ రామ్ ఛాత్రావాస్ యోజన (BJRCY) మరియు అటల్ వాయో అభ్యుదయ యోజన (AVYAY) విలీనం చేసి ఈ పథకాన్ని ప్రారంభించారు.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A, B మరియు C మాత్రమే
(2) A మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B, C మరియు D

**135.** క్రింది ఆరోగ్య మిషన్ లను వాటిని ప్రారంభించిన సంవత్సరంతో జతపరుచుము :

| ఆరోగ్య మిషన్ పేరు | | ప్రారంభించిన సంవత్సరం | |
|---|---|---|---|
| A. | జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ | I. | 2018 |
| B. | జాతీయ ఆయుష్ (AYUSH) మిషన్ | II. | 2008 |
| C. | నేషనల్ మిషన్ ఆన్ మెడిసినల్ ప్లాంట్స్ | III. | 2005 |
| D. | నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ మిషన్ | IV. | 2014 |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-II; B-I; C-IV; D-III
(2) A-III; B-IV; C-II; D-I
(3) A-III; B-IV; C-I; D-II
(4) A-IV; B-II; C-III; D-I

**136.** ఏ మంత్రిత్వ శాఖ ట్రాన్స్ జెండర్ వ్యక్తుల కోసం 'గరిమ గృహ' ఆశ్రయ గృహాలను ప్రారంభించింది ?

(1) స్త్రీ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ
(2) సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
(3) ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
(4) గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

**137.** క్రింది వాటిలో ఏ అధికరణం భారత రాజ్యాంగంలోని షెడ్యూల్ కులాల ఆర్థిక రక్షణలకు సంబంధించినది కాదు ?

(1) అధికరణం 46
(2) అధికరణం 34
(3) అధికరణం 23
(4) అధికరణం 24

**138.** కింది చట్టాలను వాటి సంవత్సరాలతో జతపర్చుము :

| చట్టం | | సంవత్సరం | |
|---|---|---|---|
| A. | SC మరియు ST లపై దురాగతాల (అట్రాసిటీ) నిరోధక చట్టం | I. | 2016 |
| B. | నెషనల్ కమిషన్ ఫర్ సఫాయి కర్మచారి చట్టం | II. | 1986 |
| C. | బాలకార్మిక (నియంత్రణ నిషేదం) చట్టం | III. | 1993 |
| D. | వికలాంగుల హక్కుల చట్టం | IV. | 1989 |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-II; B-I; C-III; D-IV
(2) A-IV; B-III; C-II; D-I
(3) A-I; B-II; C-IV; D-III
(4) A-III; B-IV; C-I; D-II

**139.** క్రింది వాక్యాలను పరిగణించుము :

*ధృవీకరణ (A) :*

ప్రజాస్వామ్య వికేంద్రీకరణ అణగారిన మరియు అట్టడుగున ఉన్న సామాజిక వర్గాలకు వారి సామూహిక బేరసారాలకు మరియు స్థానిక పాలన మిరియు అభివృద్ధి ప్రక్రియలో వారికి తగిన వాటాను పొందడానికి అవకాశం అందిస్తుంది.

*కారణం (R) :*

వికేంద్రీకరణ మరియు ప్రజాస్వామ్యీకరణ ప్రక్రియ షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు మరియు మహిళలు వంటి అత్యంత మినహాయించబడిన సామాజిక సమూహాల ప్రయోజనాలను పరిరక్షించడానికి సహాయ పడుతుంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) (A) మరియు (R) రెండూ నిజం మరియు (R) అనేది (A)కు సరైన వివరణ.
(2) (A) మరియు (R) రెండూ నిజం, కానీ (R) అనేది (A)కు సరైన వివరణ కాదు.
(3) (A) నిజం, కానీ (R) తప్పు.
(4) (A) తప్పు, కానీ (R) నిజం.

**140.** అధికరణం 15 గురించి క్రింది వాటిలో ఏ వాక్యం/వాక్యాలు సరైనది/సరైనవి ?

A. ప్రభుత్వం పౌరుల పట్ల మత, వర్ణ, కుల, లింగ, పుట్టిన ప్రదేశాల లేదా వాటిలో దేని ఆధారంగానైనా ఎలాంటి వివక్ష చూపరాదు.

B. ప్రభుత్వం స్త్రీలకు మరియు పిల్లలకు ప్రత్యేక వసతులు కల్పించడాన్ని ఈ అధికరణం నిరోధించదు.

C. చట్టం ముందు సమానత్వం.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A మరియు C మాత్రమే
(2) B మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, B మరియు C

**141.** ఈ క్రింది వాటిలో సమాఖ్య రాజ్య ముఖ్య లక్షణం ఏది ?

(1) న్యాయ శాఖ ఆధిక్యత
(2) అధికారాల విభజన
(3) ఎన్నికల సంఘం
(4) పార్లమెంటు ఆధిక్యత

**142.** రాజ్యాంగంలోని 368వ ప్రకరణకు సంబంధించి ఈ క్రింది పేర్కొన్న వాటిని పరిశీలించండి :

A. ఇది రాజ్యాగాన్ని సవరించడానికి పార్లమెంటుకు అధికారాన్ని ఇస్తుంది.

B. 2/3 సభ్యుల ఆమోదంతో రాజ్యాంగాన్ని సవరించడానికి పార్లమెంటుకు అధికారం కల్పిస్తుంది.

C. ప్రాథమిక హక్కులను సవరించడానికి పార్లమెంటుకు అధికారాన్ని కల్పించదు.

D. రాజ్యాంగ మౌళిక నిర్మాణం తప్ప ఇతర ఏ అంశాలనైన సవరించడానికి ఇది పార్లమెంటుకు అధికారాన్నిస్తుంది.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(1) A, B మరియు C మాత్రమే నిజం.
(2) A, B, C మరియు D నిజం.
(3) A మరియు B మాత్రమే నిజం.
(4) A, B మరియు D మాత్రమే నిజం.

**143.** పార్లమెంటు అంటరానితనం (నేరాల) చట్టం, 1955 ను ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం సుప్రీం కోర్టు ముందు వచ్చిన మొదటి కేసు క్రింది వాటిలో ఏది ?

(1) కేరళ రాష్ట్రం Vs. గులాబ్ సింగ్
(2) విమలేష్ తోమర్ Vs. హర్యాన రాష్ట్రం
(3) కర్ణాటక రాష్ట్రం Vs. అప్పు బాలు ఇంగలే
(4) తంతి తపాల శాఖ (P & T) షెడ్యూల్డ్ కులాలు/తెగల ఉద్యోగులు, సంక్షేమ సంఘం Vs. భారత కేంద్ర ప్రభుత్వం

**144.** "పాటించాల్సిన విధి ప్రక్రియ" పై రాజ్యాంగ సభలో జరిగిన చర్చలో డా. బి.ఆర్. అంబెడ్కర్ ఇలా గమనించారు :

A. శాసన-న్యాయ శాఖల మధ్య గల సంబంధాలకు.

B. సమాఖ్య విధానంలో శాసన శాఖ చేసిన చట్టాలు చెల్ల నేరవని, చెల్లుబాటు కావని న్యాయశాఖ నిర్ణయించడం.

C. సమాఖ్య ఏర్పాటు వెసులుబాటు ప్రమేయం ఉంటుంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B మరియు C మాత్రమే నిజం.
(2) A, B మరియు C నిజం.
(3) A మరియు B మాత్రమే నిజం.
(4) A మరియు C మాత్రమే నిజం.

**145.** ఈ క్రింది వాఖ్యలను పరిగణించండి :

A. ఓటు హక్కు వినియోగం ఒక రకమైన భావ ప్రకటన అని భారత సుప్రీం కోర్టు గుర్తించింది.

B. ఎన్నికలలో పోటి చేసే వ్యక్తుల పూర్వాపరాలు తెలుసుకొనే హక్కు ఓటర్లకు ఇవ్వబడింది.

పై వ్యాఖ్యలలో ఏది/ఏవి సరియైనవి ?

(1) B మాత్రమే నిజం.
(2) A మరియు B రేండూ నిజం కావు.
(3) A మాత్రమే నిజం.
(4) A మరియు B రేండూ నిజం.

**146.** రాజ్యాంగ సవరణ చట్టం (నాలుగవ సవరణ), 1955 ద్వారా విశిష్ట అధికార పరిధి అనే భావనను ప్రవేశ పెట్టబడింది. ఈ భావన కలిగి ఉంది :

A. ప్రజా ప్రయోజనం దృష్ట్యా ఎవరినైనా నిర్బంధించే పోలీసు అధికారం వివరిస్తుంది

B. ప్రజాసంక్షేమం దృష్ట్యా పన్నులు విధించే అధికారం గూర్చి తెలియ జేస్తుంది

C. ప్రజా ప్రయోజనం దృష్ట్యా ప్రయివేట వ్యక్తుల ఆస్తులను తీసుకోనెచట్టబద్ధ అధికారం

D. ప్రజా భారాన్ని పంచే చట్టబద్ధ అధికారం

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B, C మరియు D మాత్రమే
(2) D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) C మాత్రమే

**147.** పార్లమెంటు సభ్యుల ఎన్నికకు సంబంధించి దిగువ అంశాలను పరిగణించండి :

A. లోక్ సభ సభ్యులు ఓటు హక్కు గల వయోజనులచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడుతారు.

B. రాజ్య సభ సభ్యులు రాష్ట్రాల ఎన్నుకోబడిన శాసన సభ సభ్యులచే దామాష ప్రాతినిధ్య పద్ధతి ఆధారంగా పరోక్ష విధానంలో ఎన్నుకోబడుతారు.

C. ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన కొంత మంది వ్యక్తులను ప్రధాన మంత్రి రాజ్య సభ సభ్యులుగా నియమిస్తారు.

D. రాజ్య సభ సభ్యులను ప్రతి రాష్ట్రానికి దాని భౌగోళిక ప్రాంతం ఆధారంగా కేటాయించబడుతారు.

పై వ్యాఖ్యలలో ఏవి సరైనవి ?

(1) A, B మరియు D మాత్రమే
(2) A మరియు D మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) A మరియు B మాత్రమే

**148.** భారత రాజ్యాంగంలోని క్రింద పేర్కొన్న ప్రకరణలను వాటి వివరణలతో జతపర్చండి :

| | ప్రకరణ | | వివరణ |
|---|---|---|---|
| A. | ప్రకరణ 14 | I. | అంటరానితనం నిర్మూలన |
| B. | ప్రకరణ 16 | II. | ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన అవకాశాలు |
| C. | ప్రకరణ 17 | III. | చట్టం దృష్టిలో అందరూ సమానం |
| D. | ప్రకరణ 18 | IV. | బిరుదుల రద్దు |

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) A-III; B-II; C-I; D-IV
(2) A-II; B-I; C-IV; D-III
(3) A-I; B-II; C-III; D-IV
(4) A-I; B-III; C-II; D-IV

**149.** రాజ్యాంగ ఆదేశిక నియమాలకు సంబంధించి క్రింద పేర్కొన్న ప్రకరణలలో సరైన జతలు ఏవి ?

A. ప్రకరణ 39 A : ఉచిత న్యాయ సహాయం

B. ప్రకరణ 43 A : పరిశ్రమల నిర్వహణలో కార్మికుల భాగస్వామ్యం

C. ప్రకరణ 48 A : బాలల హక్కుల పరిరక్షణ

D. ప్రకరణ 51 : అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణ

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) B, C మరియు D మాత్రమే
(2) A, B మరియు D మాత్రమే
(3) A, B మరియు C మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే

**150.** క్రింది వాటిలో ఏది రాష్ట్ర ఎన్నికల సంఘం పాత్ర :

(1) స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ
(2) సమాజ ఆధారిత సంస్థల ఎన్నికల నిర్వహణ
(3) రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ
(4) రాష్ట్ర సహకార సంఘాల ఎన్నికల నిర్వహణ